1 *నన్నయ అవతారిక ఇలా ఉంది?*

a) ఉత్తమ పురుషలో b)మధ్యమ పురుషలో

c) ప్రథమ పురుషలో d) వచనంలో

2 *మహాభారతబద్ధ నిరూపితార్థమేర్పడ భారత రచన చేయమని నన్నయను అభ్యర్థించినవారెవరు?*

a) నారాయణభట్టు b) రాజరాజ నరేంద్రుడు

c) వేములవాడ భీమకవి d) మనుమసిద్ధి

3 *'పాత్యేగేయేచ మధురమ్' అని అనదగిన ప్రక్రియ?*

a) పురాణం b) కావ్యం

c)ప్రబంధం d) ద్విపద

4 *శివతత్త్వసారం కర్త?*

a) మల్లికార్జున పండితుడు b) నన్నెచోడుడు

c) పాల్కురికి సోమన d) నన్నయ

5 *వస్తుకవీశ్వరుడు...?*

a)నన్నెచోడుడు b)పాల్కునికి సోమన్న

c)యధావాక్కుల అన్నమయ్య d) తాళ్లపాక అన్నమయ్య

6 *ఒక బౌద్ధాచార్యున్ని తన శిష్యుల చేత చంపించాడన్న అపవాదు పొందిన శివ కవి?*

a) పాల్కురికి సోమన b)శ్రీ పతి పండితుడు

c)నన్నెచోడుడు d)మల్లికార్జున పండితుడు

7 *ఉదాహరణం ఏ కవితాశాఖకు చెందింది?*

a) ఆశు b)చిత్ర c)విస్తర d)మధుర

8 *'అల్పాక్షరముల అనల్పార్థ రచన' అని పలికిన కవి?*

a) నన్నయ b) నన్నెచోడుడు

c) పాల్కునికి సోమన్న d) శ్రీనాథుడు

9 *'తిక్కయస్య కవే స్ఫూర్తి:' అని పలికినవారెవరు?*

a) తిక్కన b)గంగాదేవి

c)మంచన d) కేతన

10 *తిక్కన రచించని కావ్యం?*

a) నిర్వచనోత్తర రామాయణం b) మహాభారత 15 పర్వాలు

c) విజయసేనం d)శాలివాహన సప్తశతి

11 *తెలుగు సాహిత్యంలో ప్రబంధ లక్షణాలు ప్రదర్శించిన వారెవరు?*

a)నన్నయ b) నన్నెచోడుడు

c) అల్లసాని పెద్దన d) తిక్కన

12 *తొలి తెలుగు కథాకావ్యం?*

a) దశకుమార చరిత్ర b) కేయూరబాహూ చరిత్ర

c) నందనందన చరిత్ర d) చారుచర్య

13 *'మందస్మిత సుందర వదనారవింద' అనే ప్రయోగం చేసిన తొలి కవి?*

a) శ్రీనాథుడు b) మంచన

c) తిక్కన d) ఎర్రన

14 *తొలి తెలుగు క్షేత్ర మహత్మ్య గ్రంథం?*

a) శివరాత్రి మహత్యం b) ఘటికాచల మహత్యం

c) కాశీఖండం d) నృసింహ పురాణం

15 *'ఉత్తర హరివంశం' రాసినదెవరు?*

a) నాచన సోముడు b)తిక్కన

c) చేమకూర వేంకటకవి d)మొల్ల

16 *తెలుగు మంగళ శ్లోకాల్లో శృంగారాన్ని ప్రదర్శించిన తొలి కవి?*

a) శ్రీనాథుడు b)అల్లసాని పెద్దన

c) నాచన సోముడు d) కృష్ణదేవరాయలు

17 *తొలి తెలుగు రామాయణం?*

a) మొల్ల రామాయణం b) రంగనాథ రామాయణం

c) భాస్కర రామాయణం d) వాల్మీకి రామాయణం

18 *బహుకర్తృత్వ రామాయణం...?*

a) విశ్వనాథ రామాయణం b)మొల్ల రామాయణం

c) రంగనాథ రామాయణం　　d) భాస్కర రామాయణం

19 *భాస్కర రామాయణ కృతి భర్త?*

a) మంత్రి భాస్కరుడు　　b)హుళక్కి భాస్కరుడు

c) సాహిణి మారన　　d) కుమారరుద్రుడు

20 *'తేనెసోక నోరు తీయనగురీతి' అని పలికినవారెవరు?*

a) అల్లసాని పెద్దన　　b) పోతన

c)ధూర్జటి　　d) మొల్ల

21 *శ్రీనాథుడు భీమేశ్వర పురాణాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?*

a) పెదకోమటి వేమారెడ్డి　　b) బెండపూడి అన్నయ

c) మామిడి సింగన　　d) వీరభద్రారెడ్డి

22 *శ్రీనాథుడు 'నూనూగు మీసాల నూత్న యవ్వనమున' రాసిన కావ్యం?*

a) మరుత్తరాట్చరిత్ర　　b) శృంగార నైషధం

c) హరవిలాసం　　d) శాలివాహన సప్తశతి

23 *'నా కవిత్వము నిజము కర్ణాట భాష' అని పలికినవారెవరు?*

a) పోతన　　b) తిక్కన

c) శ్రీనాథుడు　　d) ఎర్రన

24 *గంగిరెద్దుల ఆటను ప్రస్తావించిన తొలి తెలుగు రచన?*

a) క్రీడాభిరామం　　b) విక్రమార్క చరిత్ర

c)సుకుమార చరిత్ర　　d) పలనాటి వీర చరిత్ర

25 *పోతన రాయని భాగవత స్కంధం?*

a)3　　b) 4　　c)5　　d)10

26 *విష్ణు భక్తి లేని విబుధుడు విబుధుడే, పాదయుగముతోడ పశువుగాక అని పలికిన వారెవరు?*

a) కృష్ణమాచార్యులు　　b) నన్నయ

c)కూచిమంచి తిమ్మకవి　　d) పోతన

27 *విక్రమార్క చరిత్ర కర్త?*

a) తిమ్మన　　b) జక్కన

c) గౌరన d) పోతన

28 *'వాణి నా రాణి' అని పలికినవారెవరు?*

a) నంది మల్లయ b) శ్రీనాథుడు

c)పిల్లలమర్రి పినవీరభద్రుడు d) పోతన

29 *కింది వారిలో రాచమల్లు కవులు?*

a) కాచవిభుడు విఠలనాథుడు b) నంది మల్లయ, ఘంట సింగన

c) పింగళి కాటూరి d) తిరుపతి వేంకటకవులు

30 *శృంగార శాకుంతలం కర్త?*

a) ఘంట సింగన b) పిల్లలమర్రి పినవీరభద్రుడు

c) నంది తిమ్మన d) శ్రీనాథుడు

31 *గౌరన రాసిన 'నవనాథ చరిత్ర'...?*

a) చంపూ కావ్యం b) వచన కావ్యం

c) శతకం d)ద్విపద

32 *భోజరాజీయం కర్త?*

a) చేమకూర వేంకట కవి b) అనంతామాత్యుడు

c) జక్కన d) గౌరన

33 *కొరవి గోపరాజు రాసిన 'సింహాసన ద్వాత్రింశిక' లో ఎన్ని కథలు ఉన్నాయి?*

a) 31 b) 33 c) 34 d)32

34 *సంస్కృతంలో 'మదాలస చరిత్ర' రాసిన వారెవరు?*

a) అల్లసాని పెద్దన b) శ్రీకృష్ణదేవరాయలు

c)నంది తిమ్మన d) రఘునాథ నాయకుడు

35 *'మాల దాసరి కథ' కలిగిన ప్రబంధం?*

a) పారిజాతాపహరణం b)ఆముక్తమాల్యద

c) కాశీఖండం d) రామాయణం

36 *మనుచరిత్రకు మూలం?*

a)అగ్ని పురాణం b) స్కాంద పురాణం

c) కూర్మ పురాణం d) మార్కండేయ పురాణం

37 *శిరీషకుసుమపేశల సుధామయోక్తులతో రచన చేసినవారు?*

a) అల్లసాని పెద్దన b) శ్రీనాథుడు

c) శ్రీకృష్ణదేవరాయలు d) కొరవి గోపరాజు

38 *అరణపు కవిగా ప్రసిద్ధుడు?*

a) రామరాజ భూషణుడు b) అయ్యలరాజు రామభద్రుడు

c) నంది తిమ్మన d) నంది మల్లయ

39 *శ్రీకాళహస్తీశ్వరుణ్ణి కొలిచిన ప్రబంధ కవి?*

a) ధూర్జటి b) శ్రీనాథుడు

c) నంది తివ్మున d) భట్టుమూర్తి

40 *శ్రీకాళహస్తీశ్వర శతకంలోని వృత్తం?*

a) సీసం b) ఆటవెలది, తేటగీతి

c) చంపకమాల, ఉత్పలమాల d)మత్తేభశార్దూలాలు

41 *తెనాలి రామలింగడి ఇంటి పేరు?*

a) తెనాలి b) గార్లపాటి

c) మూలఘటిక d) కొట్టరువు

42 *ఉద్భటారాధ్యచరిత్ర?*

a) శైవ ప్రబంధం b) వైష్ణవ ప్రబంధం

c) శృంగార ప్రబంధం d) సంస్కృత ప్రబంధం

43 *కళాపూర్ణోదయ కర్త?*

a) పింగళి సూరన b) అల్లసాని పెద్దన

c) శ్రీనాథుడు d) చేమకూర వేంకటకవి

44 *ద్వ్యర్థి కావ్యానికి ఆధారమైన అలంకారం?*

a) ఉపమా b) రూపక

c) యమక d) శ్లేష

45 *కింది వాటిలో రామరాజభూషణుడి రచన కానిది?*

a) కావ్యాలంకార సంగ్రహం b) రామాభ్యుదయం

c) వసు చరిత్ర d) హరిశ్చంద్రనలోపాఖ్యానం

46 *రాజశేఖర చరిత్ర అనే ప్రబంధ కర్త?*

a) కందుకూరి వీరేశలింగం b) కందుకూరి రుద్రకవి

c) మాదయగారి మల్లన d) ధూర్జటి

47 *రాధామాధవ కవి అసలు పేరు?*

a) చింతలపూడి ఎల్లనార్యుడు b) అయ్యలరాజు రామభద్రుడు

c) ముద్దుపళని d) పింగళి సూరన

48 *జనార్థనాష్టకం కర్త?*

a) కందుకూరి రుద్రకవి b) ధూర్జటి

c) పోతన d) నన్నయ

49 *కింది వాటిలో ప్రబంధ లక్షణం కానిది?*

a) వక్రోక్తి b) నాటకీయత

c) శృంగార రసం d) తెలుగుదనం

50 *యయాతి చరిత్ర కర్త?*

a) పొన్నగంటి తెలగన్న b) నాదెండ్ల గోపన్న

c) అద్దంకి గంగాధరుడు d) కాసె సర్వప్ప

51 *'మానస సంచరరే.....' అనే కృతి ఎవరిది?*

a) క్షేత్రయ్య b) త్యాగయ్య

c) అన్నమయ్య d) రామదాసు

52 *'కన్ను గానని వస్తుతత్త్వము కాంచనేర్తురు ఇంగిలీజులు' అన్న కవి?*

a) గురజాడ b) శ్రీశ్రీ

c) రాయప్రోలు d) కందుకూరి

53 *'భరత ఖండంబు చక్కని పాడియావు...' పద్య కవి?*

a) శ్రీశ్రీ b) ఆరుద్ర

c) కవికొండల వేంకటరావు d)చిలకమర్తి

54 *అమలిన శృంగారాన్ని ప్రతిపాదించినవారు?*

a) గురజాడ b) నాయని

c) విశ్వనాథ d) రాయప్రోలు

55 *తొలి తెలుగు వ్యాస రచయిత్రి?*

a) పోతం జానకమ్మ b) కనుపర్తి వరలక్ష్మమ్మ

c) బసవరాజు రాజ్యలక్ష్మమ్మ d) పోలాప్రగడ రాజ్యలక్ష్మి

56 *పాకెట్ థియేటర్‌గా పేరొందిన ఆధునిక ప్రక్రియ?*

a) నాటకం b) నాటిక

c) కథానిక d) ఏకాంకిక

57 *'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా' రచయిత?*

a) త్రిపురనేని రామస్వామి చౌదరి

b) త్రిపురనేని సాయిచంద్

c) త్రిపురనేని గోపీచంద్

d) రావి శాస్త్రి

58 *తొలి తెలుగు నాటకం?*

a) మంజరీ మధుకరీయం b) నరకాసుర విజయం

c) సీజర్ చరితం d) వ్యవహార ధర్మబోధిని

59 *డ్రమిటిక్ హిస్టరీ ఆఫ్ ది వరల్డ్ అనే గ్రంథాన్ని రాసినది?*

a) కోలాచలం శ్రీనివాసరావు b) బళ్లారి రాఘవ

c) ధర్మవరం రామకృష్ణమాచార్యులు d) పానుగంటి లక్ష్మీనరసింహం

60 *తొలి తెలుగు కథానిక...?*

a) తిత్తివ b) దిద్దుబాటు

c) మెటిల్డా d) సంస్కర్త హృదయం

61 *కథానిక లక్షణాలను తొలుత పేర్కొన్నదిగా భావిస్తున్న గ్రంథం?*

a) స్కాంద పురాణం b) బ్రహ్మాండ పురాణం

c) గరుడ పురాణం d) అగ్ని పురాణం

62 *భావ కవిత్వం అనే పదాన్ని సృష్టించినవారు?*

a) దేవులపల్లి b) రాయప్రోలు

c) గాడిచర్ల హరిసర్వోత్తమరావు d) గురజాడ అప్పారావు

63 *అడవి బాపిరాజు ఊహా ప్రేయసి...?*

a) ఊర్వశి b) వత్సల

c) కిన్నెరసాని d) శశికళ

64 *మార్క్సిజం పునాదిగా సాగిన కవితా ధోరణి?*

a) భావ కవిత్వం b) అభ్యుదయ కవిత్వం

c) దళితవాదం d) స్త్రీవాదం

65 *వచన కవితా పితామహుడు?*

a) శ్రీశ్రీ b) గురజాడ

c) కుందుర్తి d) చలం

66 *'భావ కవిని కాను నేను అహంభావ కవిని' అని పలికిన వారు?*

a) శిష్ట్లా b) శ్రీశ్రీ

c) శ్రీరంగం నారాయణ బాబు d) పఠాభి

67 *'నా తెలంగాణా కోటి రతనాల వీణ' అని పలికినవారెవరు?*

a) దాశరధి రంగాచార్య b) దాశరధి కృష్ణమాచార్య

c) ఆరుద్ర d) గూడ అంజయ్య

68 *'త్వమేవాహమ్' కర్త?*

a) శ్రీశ్రీ b) తిలక్

c) ఆరుద్ర d) దాశరధి

69 *ఆరుగురు యువకులు తీసుకొచ్చిన ధోరణి?*

a) భావ కవిత b) విప్లవ కవిత

c) స్త్రీవాద కవిత d) దిగంబర కవిత

70 *కింది వారిలో నయాగరా కవి కానిది?*

a) తిలక్ b) బెల్లంకొండ రామదాసు

c) ఏల్చూరి సుబ్రహ్మణ్యం d) కుందుర్తి ఆంజనేయులు

71 *దిగంబర కవి జ్వాలాముఖి అసలు పేరేమిటి?*

a) యాదవ రెడ్డి b) వీరవెల్లి రాఘువాచార్యులు

c) బద్ధం బాస్కరరెడ్డి d) మన్మోహన్ సహాయ్

72 *'ఏం పిల్లో ఎల్ల మొత్తవా...' అనే పాటను కట్టినవారు?*

a) వంగపండు ప్రసాదరావు b) నగ్నముని

c) కె.వి.రమణారెడ్డి d) కె.శివారెడ్డి

73 *'యజ్ఞం' కథానిక ఎవరిది?*

a) కాళీపట్నం రామారావు b) భూషణం

c) శ్రీశ్రీ d) తిలక్

74 *'ప్రతి స్త్రీ ఓ నిర్మల కావాలి' అనే స్త్రీవాద కవిత రాసినవారు?*

a) ఓల్గా b) కుప్పిలి పద్మ

c) జయప్రభ d) ఘంటసాల నిర్మల

75 *'వంటింటికి మా అమ్మ రాణి, కానీ గిన్నె లన్ని టిపైనా మా నాన్న పేరే..!' అని పలికిన స్త్రీవాద కవయిత్రి?*

a) జయప్రభ b) రేవతీదేవీ

c) పాటిబండ్ల రజని d) విమల

76 *'బందిపోట్లు' అనే స్త్రీవాద కవిత రాసినవారెవరు?*

a) కొండేపూడి నిర్మల b) శిలాలోలిత

c) సావిత్రి d) పి.సత్యవతి

77 *తొలి తెలుగు జాతీయోద్యమ కవితగా గుర్తిస్తోన్న కవిత?*

a) ది క్రై ఆఫ్ మదర్ ఇండియా b) భరత ఖండంబు చక్కని పాడియావు

c) దేశమును ప్రేమించుమన్న d) గాంధీనామం మరువాం మరువాం

78 *'కాంక్ష' అనే జాతీయోద్యమ కవిత రాసినదెవరు?*

a) మ◌ంగిపూడి వేంకటశర్మ b) గురజాడ శ్రీ రామమూర్తి

c) వేదుల సత్యనారాయణ శాస్త్రి d) తుమ్మల సీతారామమూర్తి చౌదరి

79 *'అంటరాని వారెవరో కాదు మా వెంట రాని వారే అని పలికింది?*

a) గరికపాటి మల్లావధాని b) గురజాడ రాఘువ శర్మ

c) చామర్తి రాజశేఖరరావు d) మాధవపెద్ది బుచ్చిసుందర రామశాస్త్రి

80 *ఆంధ్రావళి కర్త?*

a)రాయప్రోలు b) గురజాడ

c) నాయని d) గరిమెళ్ల

81 *'కసరిబుసకొట్టు ఆతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు' అని పలికిన వారెవరు?*

a) కుసుమ ధర్మన్న కవి b) గుర్రం జాషువా

c) బోయి భీమన్న d) ప్రసాదమూర్తి

82 *'పంచమవేదం' ఎవరిది?*

a) ఎండ్లూరి సుధాకర్ b) కత్తి పద్మారావు

c) సతీష్ చందర్ d) పైడి తెరేశ్‌బాబు

83 *వక్రోక్తి ప్రాధాన్యవాది?*

a) కుంతకుడు b) వామనుడు

c) భామహుడు d) దండి

84 *ధ్వని సిద్ధాంతాన్ని అందించినవారెవరు?*

a) భామహుడు b) భరతుడు

c) ఆనంద వర్ధనుడు d) కుంతకుడు

85 *కావ్యాత్మ అనే పదాన్ని తొలుత పరిశీలించినవాడు?*

a) అభినవ గుప్తుడు b) వామనుడు

c) క్షేమేంద్రుడు d) భట్టబాణుడు

86 *కావ్యప్రకాశం అనే లక్షణ గ్రంథకర్త?*

a) మమ్మటుడు b) విశ్వనాథుడు

c) ధనంజయుడు d) నన్నయ

87 *జగన్నా థ పండితరాయలు రాసినది?*

a) సాహిత్య దర్పణం b) కావ్యాలంకారసార సంగ్రహం

c) కావ్యాదర్శం d) రసగంగాధరం

88 *శృంగార నాయికలు ఎన్ని విధాలు?*

a) ఏడు b) ఆరు

c) ముడు d) ఎనిమిది

89 *సర్గబంధం లేని కావ్యం?*

a) ఉపకావ్యం b) మహాకావ్యం

c) ప్రఖ్యాతకావ్యం d) శాస్త్రకావ్యం

90 *ప్రభుసమ్మి తాలు?*

a) పురాణాలు b) ఇతిహాసాలు

c) వేదాలు d) కావ్యాలు

91 *శృంగారానికి స్థాయీభావం?*

a) శోకం b) రతి

c) హాసం d) శమం

92 *విస్మ యం దేనికి స్థాయీభావం?*

a) అద్భుతం b) రౌద్రం

c) బీభత్సం d) భయానకం

93 *రసంలో సంచారీ భావాలెన్ని ?*

a) 34 b) 33 c)31 d)35

94 *'ఏకోరసః కరుణేవ' అని పలికినదెవరు?*

a) భవభూతి b) భోజుడు

c) ఉద్భటుడు d) భట్టబాణుడు

95 *'అద్భు తరసమే రసము' అని వ్యాఖ్యానించింది?*

a) అభినవగుప్తుడు b) విశ్వనాథుడు

c) భోజుడు d) వామనుడు

96 *సాత్త్వి క భావాలెన్ని ?*

a)1 b)2 c)6 d)8

97 *అవులింతను సాత్త్వి క భావంగా పేర్కొన్న దెవరు?*

a) అభినవగుప్తుడు b) భోజుడు

c) భానుదత్తుడు d) భామహుడు

98 *ఉత్పత్తివాదం అందించినవారు?*

a) భట్టలోల్లటుడు b) శ్రీశంకరుడు

c) భట్టనాయకుడు d) అభినవగుప్తుడు

99 *మృదుమధురమైన మాటలతో కావ్యరచన చేసే కవి?*

a) వివేకి b) వాచకుడు

c) రౌచికుడు d) ఆర్థికుడు

100 *'దీర్ఘము మీద సాధ్య పూర్ణము లేదు' అని పేర్కొన్న దీ?*

a) బాల వ్యాకరణం b) ప్రౌఢ వ్యాకరణం

c) కావ్యాలంకార సంగ్రహం d) ఆంధ్ర శబ్దచింతామణి

101 *'ఆర్యవ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు' అని పేర్కొన్న వారు?*

a) బహుజనపల్లి b) చిన్నయసూరి

c) భట్టుమూర్తి d) కేతన

102 *త్రిలింగదేశ వ్యవహార సిద్ధంబగు భాష..?*

a) తత్సమం b) తద్భవం

c) అన్యదేశ్యం d) దేశ్యం

103 *కాళిదాసు రాసిన మహాకావ్యం?*

a) మేఘదూతం b) రుతు సంహారం

c) శాకుంతలం d) రఘువంశం

104 *మాఘుడు ఉదయించనంత వరకే 'ఇతని' వెలుగు అన్న దీ?*

a) భారవి b) కాళిదాసు

c) వాల్మీకి d) అశ్వఘోషుడు

105 *సంస్కృతంలో నైషధ కావ్యం రాసినవారెవరు?*

a) భారవి b) కాళిదాసు

c) శ్రీహర్షుడు d) మాఘుడు

106 *సంస్కృతంలో సుభాషిత రత్నావళి రాసిందెవరు?*

a) భర్తృహరి b) మధురవాణి

c) రత్నాకరుడు d) ప్రవరసేసుడు

107 *రూపాకాలెన్ని?*

a)9 b)10 c)11 d)12

108 *హాస్యప్రధాన రూపకం?*

a) నాటకం b) డిమము

c) వ్యాయోగం d) ప్రహసనం

109 *'స్వప్న వాసవదత్త' అనే సంస్కృత నాటక కర్త?*

a) భాణుడు b) కాళిదాసు

c) జయదేవుడు d) అశ్వఘోషుడు

110 *శూద్రకుడు రాసిన సంస్కృత నాటకం?*

a) కుందమాల b) ముద్రారాక్షసం

c) మ ృచ్ఛకటికం d) రత్నావళి

111 *వేదాంగాలెన్ని?*

a)1 b)4 c)6 d)8

112 *కాకోలూకీయం - అనే విభాగం ఇందులోనిది?*

a) హితోపదేశం b) మేఘ సందేశం

c) పంచతంత్రం d) భాగవతం

113 *హితోపదేశంలో ఎన్ని భాగాలున్నాయి?*

a)1 b)2 c)3 d)4

114 *హితోపదేశ కర్త?*

a) చిన్నయసూరి b) కందుకూరి

c) విష్ణుశర్మ d) నారాయణ పండితుడు

115 *సంస్కృతంలో 'లట్'?*

a) వర్తమాన కాలిక ప్రత్యయం b)భూతకాలిక ప్రత్యయం

c) భవిష్యత్ కాలిక ప్రత్యయం d) పరోక్ష భూత కాలిక ప్రత్యయం

116 *సంస్కృతంలో 'లట్'?*

a) పరోక్ష భవిష్యత్ b) భూతకాలం

c) అనద్యతన భవిష్యత్ d) భవిష్యత్

117 *సంస్కృతంలో ప్రయోగాలెన్ని?*

a)3 b)2 c)4 d)1

118 *అవ్యయం...?*

a) లింగ విభక్తి వచనాలతో మారేది b) లింగ విభక్తి వచనాలతో అపుడపుడు మారేది

c) లింగ విభక్తి వచనాలతో మారనిది d) నామవాచకాలన్నీ అవ్యయాలే

119 *'కృ' అనేది 'కారయ'గా మారడం...*

a) ణిజంతము b) సన్నంతము

c) యఙ్ఞంతము d) భాపే

120 *విభక్తి ప్రత్యయాలతో కూడిన విశేష్య విశేషణాలు?*

a) ణిజంతము b) సుబంతము

c)సన్నంతము d) యఙ్ఞంతము

121 *ధర్మా రావు, అరుంధతి పాత్రలు ఇందులోనివి?*

a) వేయిపడగలు b) స్వర్గానికి నిచ్చెనలు

c)మెరుపుల మరకలు d) చెలియలికట్ట

122 *అత్యంత?*

a) యడాగమ సంధి b) యణాదేశ సంధి

c) ఇకార సంధి d) అకార సంధి

123 *పీతాంబర అన్న ది ఏ సమాసం?*

a) విశేషణ పూర్వపద కర్మధారయ b) బహువ్రీహి

c) ద్విగు d) ద్వంద్వ

124 *వాల్మీ కి రామాయణంలో శ్లోకాల సంఖ్య?*

a)22 వేలు b)26 వేలు

c) 34 వేలు d)24 వేలు

125 *అన్యాయంలో 'అ'*

a) ప్రత్యయం b) వ్యతిరేక పదం

c) ఉపసర్గ d)నిత్య ఏకవచనం

126 *'యోగ్యతాకాంక్షాసత్తి సహిత పదసముదాయం' - ఇది దేని నిర్వచనం?*

a) క్రియ b) విభక్తి

c) వాక్యం d) సంధి

127 *ఉపమాన ఉపమేయాలకు సామ్యం చెప్పే అలంకారం?*

a) దీపక b) పరిణామ

c) ఉపమేయోపమ d) ఉపమ

128 *కుట్టుసురు...?*

a) టుగాగమ సంధి b) ఇకార సంధి

c) ఆమ్రేడిత సంధి d) ద్విరుక్తటకార సంధి

129 *చంపకమాలకు గణాలు?*

a) భరనభభరవ b)సభరనమయవ

c)నజభజజజర d) మసజసతతగ

130 *తచ్ఛక్రం?*

a) శ్చుత్వ సంధి b) తుగాగమ సంధి

c) నుగాగమ సంధి d) త్రిక సంధి

131 *వాఙ్మయం?*

a) అనునాసిక సంధి b) త్రిక సంధి

c) అకార సంధి d) ఇకార సంధి

132 *'కూచిపూడి అగ్రహారం, మేముండేదే ఒక వారం, కాలమున బ్రాహ్మణవారం, నివసించేది కృష్ణా తీరం' - ఇది ఏ అలంకారం?*

a) యమకం b) రూపక c) ఛేక d) అంత్యానుప్రాస

133 *'హనుమంతుడు సముద్రాన్ని దాటాడు, మహాత్ములకు సాధ్యం కానిది లేదు' ఇది ఏ అలంకారం?*

a) శ్లేష b) అతిశయోక్తి c) దృష్టాంతం d) అర్థాంతరన్యాసం

134 *'ఎందుకు తల్లీ ఏడుస్తున్నావు?' ఏ వాక్యం?*

a) ఆశ్చర్యార్ధక b) విద్యర్ధక

c) ప్రశ్నార్ధక d) సందేహార్ధక

135 *'ఆమె కార్లో సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తోంది' - ఏ వ్యాకం?*

a) సామాన్య వాక్యం b) సంయుక్తవాక్యం

c) ఇది ఒక వాక్యం కాదు రెండు వాక్యాలు d) సంశ్లిష్ట వాక్యం

136 *క్రియాధాతువు + అడం లేదు?*

a) వర్తమాన అసమాపక క్రియ b) వ్యతిరేక వర్తమాన అసమాపక క్రియ

c) వర్తమాన సమాపక క్రియ d)వ్యతిరేక వర్తమాన సమాపక క్రియ

137 *తల..?*

a) అన్యదేశ్యం b) తత్సమం

c) తద్భవం d) దేశ్యం

138 *నింద్యశ్రామం...?*

a) కరకంఠుడు b) ప్రాణగొడ్డము

c) దినవెచ్చము d) సేసిండు

139 *జైవాత్పకుడు...?*

a) అన్యదేశ్యం b)తత్సమం

c) తద్భవం d) దేశ్యం

140 *ఏర్పడు...?*

a) ఆత్మార్ధక క్రియ b)ప్రేరణ క్రియ

c) శబ్దపల్లవం d) విద్యర్ధక క్రియ

141 *'నవ్వులాట' అనే పదం 'నవ్వుటాల'గా మారడం...?*

a) వర్ణవ్యత్యయం b) వర్ణ విభేదం

c) వర్ణనాశం d) స్వరభక్తి

142 *వర్ణనాశానికి ఉదాహరణ...?*

a) నిప్పల్ల b) ఇందర

c) దరిశెనము d) కొడవళ్లు

143 *విద్యావతి దండక కర్త?*

a) పోతన b) లింగనమణి తిరుకామకవి

c) వేమన d) గణపవరపు వేంకటకవి

144 *ఆంధ్ర పాణిని అని బిరుదు పొందినవారెవరు?*

a) శహాజి b) తుక్కోజి

c) నివర్తి శేషాచల కవి d) తుల జోజి

145 *ఎవరి యక్షగానాలు కొరవంజి కట్లగా ప్రసిద్ధం?*

a) తుల జోజి b) రఘునాథ నాయకుడు

c) కంఠీరవరాజు d) విజయ రాఘవనాయకుడు

146 *'రవికాంచనిచో కవిగాంచును' అని పలికినవారెవరు?*

a) రామరాజ భూషణుడు b) శ్రీనాథుడు

c) నన్నయ d) పోతన

147 *ఏ కవి తొలిసారి తన రచనలో తెలుగు వధువుకి వివాహ వేళ నల్లపూసలు పెడతారని రాశాడు?*

a) పింగళి సూరన b)మాదయగారి మల్లన

c) అల్లసాని పెద్దన d) నన్నయ

148 *కవిత్వ తత్త్వ విచారం రాసిందెవరు?*

a) కందుకూరి వీరేశలింగం b) కట్టమంచి రామలింగారెడ్డి

c) గురజాడ అప్పారావు d) ఆరుద్ర

149 *పేరడీ అంటే..?*

a) సాహిత్యపరమైన వెక్కిరింత b) దేశభక్తి గేయుం

c) మార్మిక భక్తి గీతం d) కరుణరస గేయం

150 *అర్థనిమ్న తకు ఉదాహరణ...?*

a) కంపు b) చెంబు c) సభికులు d) లేపాకి